భారీగా బస్‌పాస్ ధరల పెంపు

- 20 శాతానికి పైగా పెంచిన ఆర్టీసీ
- విద్యార్థులు, చిరుద్యోగులపై పెనుభారం
- రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమైన విద్యార్థి సంఘాలు
- పెంపును వెనక్కి తీసుకోవాలని డిమాండ్లు
- జీవో ప్రకారమే పెంపు: ఆర్టీసీ

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ప్రజలపై పెనుభారం మోపింది. బస్‌పాస్ ధరలను 20 శాతానికి పైగా పెంచింది. పెరిగిన చార్జీలు మంగళవారం నుంచే అమల్లోకి వస్తాయని స్పష్టంచేసింది. ఆర్టీసీ ఆర్డినరీ బస్‌పాస్ నెలకు రూ.1150 ఉండగా రూ.1400కు పెంచింది. మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్‌పాస్ ధర రూ.1300 ఉండగా రూ.1600కు, మెట్రోడీలక్స్ బస్‌పాస్ ధర రూ.1450 నుంచి రూ.1800కు పెంచింది. ఈ తరహా పాస్‌లు హైదరాబాద్, వరంగల్ సిటీ బస్సుల్లో ఎక్కువగా ఉంటాయి. బస్‌పాస్ ధరల పెంపుపై మధ్యతరగతి ప్రజలు, చిరుద్యోగులు, విద్యార్థులు తీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చార్జీల పెంపుపై పునరాలోచించాలని, నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విద్యార్థి, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

విద్యార్థులపై భారం మోపితే ఊరుకోం

ఆర్టీసీ బస్‌పాస్ ధరల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలి. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ 20శాతం చార్జీలు పెంచితే బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులపై భారం పడుతుంది. ఆర్టీసీ చాలా రూట్లలో విద్యార్థులు కోసం బస్సులు నడపడం లేదు. బస్సులు పెంచి, ఉచిత బస్‌పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తుంటే చార్జీలు పెంచడం దుర్మార్గపు చర్య. పెంపును వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాం.

–రజనీకాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు, నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి

హైదరాబాద్, వరంగల్‌లో నెలవారీ బస్‌పాస్‌లు

బస్‌పాస్ రకం	పాత ధర	పెంచిన ధరలు
4 కి.మీ వరకు	రూ.150	రూ.225
8 కి.మీ వరకు	రూ.200	రూ.300
12 కి.మీ వరకు	రూ.300	రూ.450
18 కి.మీ వరకు	రూ.390	రూ.585
22 కి.మీ వరకు	రూ.450	రూ.675
జిల్లాలో నెలవారీ రూట్‌పాస్‌లు		
5 కి.మీ వరకు	రూ.150	రూ.225
10 కి.మీ వరకు	రూ.250	రూ.375
15 కి.మీ వరకు	రూ.300	రూ.450
20 కి.మీ వరకు	రూ.400	రూ.600
25 కి.మీ వరకు	రూ.450	రూ.675
30 కి.మీ వరకు	రూ.500	రూ.750
35 కి.మీ వరకు	రూ.550	రూ.825
నెలవారీ బస్‌పాస్‌లు		
ఆర్డినరీ	రూ.1150	రూ.1400
మెట్రో ఎక్స్‌ప్రెస్	రూ.1300	రూ.1600
మెట్రోడీలక్స్	రూ.1450	రూ.1800

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారమే పెంపు

భారత జాతీయ రహదారుల సాధికార సంస్థ(ఎన్‌హెచ్ఐఐ) ఏటా టోల్ ట్యాక్స్‌ను సవరిస్తున్నది. టోల్‌ట్యాక్స్ పెరిగినప్పుడు ప్రయాణికుల యూజర్ చార్జీలు పెంచుకునేందుకు అనుమతిస్తూ ప్రభుత్వం జీవో 24 జారీ చేసింది. జీవో ప్రకారమే చార్జీలను పెంచాం. విద్యార్థుల బస్‌పాస్ చార్జీలు మూడేండ్లుగా పెంచలేదు. పెరిగిన నిర్వహణ కారణంగా బస్‌పాస్, సాధారణ ప్రయాణికుల బస్‌పాసుల చార్జీలను సవరించాం. హైదరాబాద్, సబర్బన్ ప్రాంతాలలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉన్నందున సిటీ ఆర్డినరీ బస్సులు ఓవర్‌లోడ్ అవుతున్నాయి. సిటీ ఆర్డినరీ బస్సులతో పాటు హైదరాబాద్‌లోని మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్‌లలోనూ విద్యార్థులను అనుమతించాలనే ఉద్దేశంతో చార్జీలను పెంచాం.

– ఆర్టీసీ యాజమాన్యం

చార్జీల పెంపును వెనక్కి తీసుకోవాలి

రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ప్రజలు, విద్యార్థుల బస్‌పాస్ ధరలను పెంచి ప్రయాణికులపై విపరీతమైన భారం మోపింది. హైదరాబాద్‌లో ఒక్కో ప్రయాణికునిపై నెలకు రూ.250 నుంచి రూ.300 వరకు అధిక భారం పడుతున్నది. పేదలు ఎక్కువగా ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో పెద్దఎత్తున చార్జీలు పెంచడం ప్రభుత్వానికి, టీజీఆర్టీసీకి తగదు. తక్షణమే పెంపును వెనక్కి తీసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రయాణం ఉచిత అంటూనే చిరుద్యోగులపై భారం మోపడం సరికాదు.

–జాన్‌వెస్లీ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి

స్థానిక సమరానికి ఇదే అదను..!

జూన్, జూలైలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సర్కారు కసరత్తు

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ) 'వానకాలం సీజన్ నెత్తిమీదికొచ్చింది.. వర్షాలు కూడా పడుతున్నాయి.. ఈ రెండు నెలలు రైతులు, రైతు కూలీలు పొలం పనుల మీదనే ఉంటారు. ఇప్పుడు వాళ్లకు రాజకీయాలు పట్టవు. ఈ సమయంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు కానిచ్చేద్దాం. వానకాలం రైతుభరోసా వేసి గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోదాం. ఆ తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, అవి పూర్తికాగానే మున్సిపల్ ఎన్నికలకు పోదాం. ఆగస్టు మొదటి వారం వరకు అన్నీ ఎన్నికలను పూర్తి చేయగలిగితే మనకు అనుకూలమైన ఫలితాలు వస్తాయి' అని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో మంత్రులు నిర్ణయించినట్టు తెలిసింది. రైతులు, రైతుకూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ ముగిసిన నేపథ్యంలో ఇక లోకల్‌బాడీ ఎన్నికల మీద దృష్టిపెట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. వానకాలం కాబట్టి గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఉండవని, పొద్దంతా వ్యవసాయ పనుల్లోనే లీనమై పోతారు కాబట్టి ప్రభుత్వం వైఫల్యాల మీద పెద్దగా చర్చ ఉండదని, ఎలాగూ రైతుభరోసా వేస్తున్నాం కాబట్టి, రైతాంగానికి ప్రభుత్వం మీద కోపతాపాలు కూడా అంతగా ఉండవని ఆలోచన చేసినట్టు తెలిసింది. జూన్ ఆఖరి వరకు అర్హులైన రైతులందరికీ రైతుభరోసా డబ్బులు ఖాతాల్లో వేసి, జూలై మొదటి వారంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలచేసేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా సాగులో ఉన్న 1.53 కోట్ల సాగు భూమికి రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. రూ.9,200 కోట్లు అవసరమవుతాయని నిర్ధారించి, ఆ మొత్తాన్ని ఖజానాలో అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్.. ఆర్థికశాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాను ఆదేశించినట్టు తెలిసింది. గ్రామ పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలవారీగా ఓటర్ల జాబితాను ఆధునికీకరించాలని, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్‌ను నిర్వహించి, సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని సీఎస్ రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లో ఓటరు లిస్టుల ఆధునికీకరణ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది. ఎన్నికల కమిషన్ ఓటరు జాబితాను సవరించనున్నది. త్వరలో రిజర్వేషన్లు ఖరారు చేసే విధంగా కసరత్తు జరుగుతున్నది.

ఆగస్టు వరకు అన్నీ ఎన్నికలు పూర్తి

గ్రామీణ ప్రాంత ఎన్నికలు ముగిసిన అనంతరం మున్సిపల్ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. జూన్ ముగిసేనాటికి వార్డుల విభజన పూర్తిచేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఇప్పటికే ఒక స్పష్టమైన షెడ్యూల్‌ను రూపొందించినట్టు సమాచారం. రాష్ట్రంలో మొత్తం 43 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉండగా.. వాటిలో ఓఆర్ఆర్ బయట ఉన్న 30 పట్టణ స్థానిక సంస్థల్లో మాత్రమే వార్డుల విభజన చేపట్టాలని నిర్ణయించారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న 13 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని నిర్ణయించడంతో ప్రస్తుతానికి ఇక్కడ వార్డుల విభజన అవసరం లేదని నిర్ణయించినట్టు సమాచారం. పాలకవర్గాల పదవీకాలం ఇంకా ముగియని ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో (కొత్తూరు, నకిరేకల్, జడ్చర్ల, వరంగల్, ఖమ్మం, సిద్దిపేట, అచ్చంపేట) విభజన అవసరం లేదని నిర్ణయించినట్టు తెలిసింది. కొత్తగా ఎలాంటి గ్రామా లు కలవడం కానీ, విడిపోవడం కానీ జరగని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కూడా వార్డుల విభజన అవసరం లేదని తేల్చినట్టు సమాచారం. ఆగస్టు 15 కల్లా అన్ని రకాల స్థానిక ఎన్నికలను పూర్తిచేయాలని రేవంత్ ప్రభుత్వం ఆయా శాఖల అధికారులను ఆదేశించినట్టు తెలిసింది.

పార్టీపరంగా అమలు

స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు బిల్లులకు కేంద్రం ఇప్పటికిప్పుడు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చే అవకాశం లేదని, 42% రిజర్వేషన్లు అమలు చేయకుండా ప్రజల్లోకి వెళ్లలేమని కొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిసింది. బీసీ రిజర్వేషన్లకు కేంద్రం అనుమతి ఇవ్వకపోయినా, పార్టీపరంగా రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి ఎన్నికలకు వెళ్లే ఆస్కారం ఉన్నదని కాంగ్రెస్ వర్గాలు చెప్పున్నాయి. ప్రతిపక్ష పార్టీలు కూడా బీసీ అభ్యర్థులనే పోటీకి నిలబెట్టే విధంగా వ్యూహాత్మక ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించినట్టు తెలిసింది.

పాలిటెక్నిక్ ప్రవేశాలకు నోటిఫికేషన్

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో 2025-26 విద్యాసంవత్సరానికి పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానించింది. ఆదిలాబాద్ జిల్లాలోని దస్నాపూర్, పెద్దపల్లి జిల్లా రామగిరిఖిల్లా, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్, సూర్యాపేట జిల్లా గడ్డిపల్లిలోని హార్టికల్చర్ పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 26 వరకు దరఖాస్తులు సమర్పించాలని రిజిస్ట్రార్ భగవాన్ సూచించారు. వివరాల కోసం ఉద్యాన వర్సిటీ వెబ్‌సైట్ www.skltghu.ac.in ను సందర్శించాలని లేదా 96032 68682, 91215 57037, 93981 66973, 70751 20145 నంబర్లను సంప్రదించవచ్చని రిజిస్ట్రార్ తెలిపారు.

11న టెట్ హాల్‌టికెట్లు

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) హాల్‌టికెట్లు ఈ నెల 11న విడుదల కానున్నాయి. టెట్ వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లు డౌన్‌లోడ్‌చేసుకోవచ్చు. ఈసారి టెట్‌కు 1.66 లక్షల మంది దరఖాస్తు చేశారు. పేపర్-1కు 46 వేలు, పేపర్-2కు 1.03 లక్షలు, రెండు పేపర్లకు కలిపి 16 వేలకు పైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలను ఈ నెల 18 నుంచి 30 వరకు కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 వరకు పరీక్షలను నిర్వహిస్తారు.

ఆర్జీయూకేటీకి 'అపార్' కష్టాలు

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : బాసర ఆర్జీయూకేటీ అడ్మిషన్ల దరఖాస్తులకు కొత్త చిక్కు వచ్చింది. అపార్ కష్టాలు వచ్చిపడ్డాయి. బాసర ఆర్జీయూకేటీలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసే సమయంలో అపార్ నంబర్ అడుగుతున్నారు. అయితే సర్కారు బడుల్లోని విద్యార్థులు కొందరికి అపార్ నంబర్ జనరేట్‌కాలేదు. ఆధార్ కార్డులో తప్పులుండటం, పేరులో అక్షర దోషాలుండటంతో అపార్ జనరేట్ కాలేదు. 550 మార్కులు సాధించినా కూడా అపార్ లేకపోవడంతో కొందరు విద్యార్థులు ఆర్జీయూకేటీలో అడ్మిషన్లు పొందేందుకు దరఖాస్తు చేయలేకపోతున్నారు. తప్పులు సవరించేందుకు ఆధార్ సెంటర్లకు వెళ్తే పదోతరగతి మెమోలు వచ్చాక ఆధార్‌లో మార్పు తామంటున్నారు. పదో తరగతి మెమోలు రావాలంటే మరికొంత సమయం పట్టే అవకాశముంది.

స్కూళ్లో 90% హాజరు ఉండాల్సిందే

- రోజూ 5 నిమిషాలు యోగా, ధ్యానం
- ప్రతి నెలా మూడో శనివారం బ్యాగ్‌లెస్‌డే

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని బడుల్లో ప్రతి రోజు 90% విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని విద్యాశాఖ ఆదేశించింది. ఈ నెల 12 నుంచి బడులు ప్రారంభంకానున్న నేపథ్యంలో 2025-26 విద్యాసంవత్సరం అకాడమిక్ క్యాలెండర్‌ను విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి సోమవారం విడుదలచేశారు. ఈ ఏడాదిలో బడులకు 230 పనిదినాలుగా ఖరారుచేశారు. పదో తరగతి సిలబస్‌ను 2026 జనవరి 10లోగా, 1- 9 తరగతుల సిలబస్‌ను ఫిబ్రవరి 28 లోగా పూర్తిచేయాలని గడువు విధించారు. ప్రతి రోజు 5 నిమిషాలు యోగా, ధ్యానం చేయించాలని సూచించారు. పదో తరగతి వార్షిక పరీక్షలను మార్చిలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు 30 నిమిషాలు విద్యార్థుల చేత చదివించాలని అకాడమిక్ క్యాలెండర్‌లో స్పష్టంచేశారు.

మరికొన్ని..

- ఆగస్టు మొదటి లేదా రెండో వారంలో పాఠశాల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహిస్తారు. ఆగస్టు మూడో వారంలో జోనల్ టోర్నమెంట్స్ నిర్వహించి, జిల్లా సెలక్షన్స్ పూర్తిచేస్తారు.
- మూడో శనివారం బ్యాగ్‌లెస్‌డేగా పాటిస్తారు.
- రోజుకు 30 నిమిషాలపాటు రీడింగ్ యాక్టివిటీని తప్పనిసరిగా నిర్వహించాలి. ఈ సమయంలో పాఠ్యపుస్తకాలు, స్టోరీబుక్స్, దినపత్రికలు, మ్యాగ్జిన్లు వంటి వాటిని చదివించాలి.
- ప్రాథమిక పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4:15 గంటల వరకు నడుస్తాయి.

సెలవులు

దసరా సెలవులు	21-9-25 నుంచి 3-10-25 (13 రోజులు)
క్రిస్మస్ సెలవులు	23-12-25 నుంచి 27-12-25 (ఐదు రోజులు)
(మిషనరీ స్కూళ్లకు)	
సంక్రాంతి సెలవులు (మిషనరీయేతర స్కూళ్లకు)	11-01-26 నుంచి 15 -1-26 (ఐదురోజులు)
వేసవి సెలవులు	24-4-26 నుంచి 11-6-26 వరకు

టీచర్ల సర్దుబాటుపై యూటర్న్

- జూలై 15కి గడువు పొడిగిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు
- 'నమస్తే తెలంగాణ' వరుస కథనాలతో స్పందన

నమస్తే ఎఫెక్ట్

కరీంనగర్/ హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : సర్‌ప్లస్ టీచర్లు (మిగులు) సర్దుబాటు విషయంలో పాఠశాల విద్యాశాఖ కీలక మార్పులు చేసింది. సర్దుబాటు గడువును ఈ నెల 13 నుంచి జూలై 15 వరకు పొడిగిస్తూ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి సోమవారం ఆదేశాలిచ్చారు. సర్‌ప్లస్ టీచర్ల సర్దుబాటుపై మే 28న పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ నెల 13లోపు ప్రక్రియను పూర్తిచేయాలని స్పష్టంచేసింది. ఇదే విషయంపై 'నమస్తే తెలంగాణ'లో మూడు కథనాలు ప్రచురితమయ్యాయి. మే 30న 'సర్‌ప్లస్ సర్దుబాటులో తొందరపాటు' ఈ నెల 1న 'టీచర్ల సర్దుబాటు రగడ' తాజాగా సోమవారం 'ఇదేం సర్దుబాటు' శీర్షిక వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఉపాధ్యాయ సంఘాలు సైతం సర్దుబాటును వ్యతిరేకించాయి. ఈ నెల 12న బడులు తెరుచుకోనున్నాయి. సర్కారు బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంచేందుకు ఈ నెల 19 వరకు బడిబాట నిర్వహిస్తున్నారు. జూలై రెండో వారం వరకు ఎన్‌రోల్‌మెంట్‌పై స్పష్టత వస్తుంది. విద్యార్థుల సంఖ్య తగ్గిందా..? పెరిగిందా..? అన్నది తేలుతుంది. బడులు ప్రారంభమైన తెల్లారే సర్దుబాటు చేయాల నడం తొందరపాటుగా అభివర్ణించగా టీచర్ సంఘాలు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయి. మొత్తంగా ఈ కథనాలతో సర్కారులో కదలిక వచ్చింది. దీంతో జూలై 15లోపు సర్దుబాటును పూర్తిచేసి, జూలై 22లోపు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు నివేదిక సమర్పించాలని ఆదేశించింది.

2008 డీఎస్సీ టీచర్లకు ఎట్టకేలకు వేతనాలు

- రూ. 51.19 కోట్లు విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ
- ఖాతాల్లో జమచేసేందుకు మరికొంత కాలం పట్టే అవకాశం

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న 2008 డీఎస్సీ టీచర్లకు ఎట్టకేలకు వేతనాల విడుదలకు మార్గం సుగమమయ్యింది. వీరికి వేతనాలు చెల్లించేందుకు వీలుగా విద్యాశాఖ సోమవారం రూ. 51.19కోట్ల బడ్జెట్‌ను విడుదల చేసింది. 2008 డీఎస్సీ బాధిత టీచర్లకు కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాలు కల్పించింది. 1,225 మందికి సెకండరీ గ్రేడ్ టీచర్లు(ఎస్జీటీ)లుగా ఉద్యోగాలు కల్పించారు. వీరికి నెలకు రూ. 31,040 వేతనం ఖరారుచేశారు. ఫిబ్రవరిలో వీరికి బడుల్లో పోస్టింగ్స్ కూడా ఇచ్చారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్‌కు సంబంధించిన వేతనాలు ఇవ్వలేదు. అంటే ఉద్యోగంలో చేరిన తర్వాత నుంచి చిల్లిగవ్వ కూడా చెల్లించలేదు. ఏప్రిల్ 24తో బడులు మూతపడగా, వీరిని ఉద్యోగాల నుంచి తొలగించారు. వేతనాలు అందని విషయాన్ని 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తీసుకొచ్చింది. జూన్ 12 నుంచి వీరిని విధుల్లోకి తీసుకోవాల్సి ఉంది. దీంతో విద్యాశాఖ తాజాగా బడ్జెట్‌ను విడుదల చేసింది. వీరిలో కొందరికి ఇప్పటి వరకు ఎంప్లాయిస్ ఐడీలు కూడా కేటాయించలేదు. టీచర్ల అకౌంట్ నంబర్లు, పాన్ నంబర్లు తీసుకోలేదు. జీతాల డ్రాయింగ్ ఆఫీసర్ ఎవరో స్పష్టత ఇవ్వలేదు. ప్రస్తుతానికి బడ్జెట్‌ను విడుదల చేసినా ఖాతాల్లో జమ చేసేందుకు మరికొంత కాలం పట్టే అవకాశముంది.

సీపీగెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ పాండురంగారెడ్డి

హైదరాబాద్, జూన్ 9 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కామన్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) 2025 కన్వీనర్‌గా ప్రొఫెసర్ పాండురంగారెడ్డి నియమితులయ్యారు. ఇది వరకు ఆయనే కన్వీనర్‌గా వ్యవహరించగా, ఈ సారి కూడా ఆయన్నే సీపీగెట్ కన్వీనర్‌గా నియమిస్తూ ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం కుమార్ సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. సీపీగెట్‌ను ఈ సారి కూడా ఉస్మానియా యూనివర్సిటీయే నిర్వహించనున్నది. దీంతో కన్వీనర్‌గా మళ్లీ ఆయనకే అవకాశం ఇచ్చారు. ఈ వారంలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఈ సందర్భంగా పాండురంగారెడ్డి తెలిపారు. సీపీగెట్‌తోపాటు బీఈడీ, లా, ఎంటెక్, బీపీఈడీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎడ్‌సెట్, లా, పీజీఈసెట్, పీఈసెట్ అడ్మిషన్ల కమిటీ కన్వీనర్‌గా పాండురంగారెడ్డియే వ్యవహరించనున్నారు.

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00, 2.30, 6.00, 9.30

SVC శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్నూల్ 11.15,2.30,6.15,9.30
SVC శివశక్తి 70 ఎంఎంఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోషనగర్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం 70 ఎంఎంఎ/సి - మల్కాజిగిరి 6.00,9.00PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 1.20,7.30,10.50 తమిళ్: 10.15,1.50,4.25,7.50,10.35
CCPL - మల్కాజిగిరి 9.30,12.40,4.10,7.40,11.10 తమిళ్: 7.30,11.00
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.20,12.40,4.30,7.10,10.25 తమిళ్: 10.15,3.55,10.35
టిపిఆర్ - కూకట్‌పల్లి 10.00, 1.15, 4.30, 7.45, 11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.25, 12.40, 4.20, 7.35, 11.15
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.30,12.40.4.10,7.40, 11.10 తమిళ్: 7.45
ఎఎంబి - గచ్చిబౌలి 9.45, 12.50, 4.15,7.20, 10.35 తమిళ్: 9.35,1.00,4.05,7.30,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 1.15,7.35,10.45 తమిళ్: 10.00, 4.25
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.45,10.55 తమిళ్: 1.35,7.50
ముంతాజా మూవీ - అత్తాపూర్ 9.30,12.40,11.00 తమిళ్: 7.40 హిందీ: 4.05
ఫీనిక్స్ - బిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.10,1.20,4.25,7.30,10.45
PVR ఇనిఫినిటీమాల్ - మూసాపేట్ 11.10, 12.45, 4.10, 7.35,11.00
సుధ - శాలిబండ 9.30,12.40.11.10 తమిళ్: 7.50, హిందీ: 7.40
ఫీనిక్స్ - ఐడిఎల్ 9.40, 1.00, 4.20, 7.40, 11.00
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15, 2.15, 6.30, 9.30
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 9.20, 12.45, 4.10, 7.35, 11.00 తమిళ్: 10.45,4.50,7.50,10.40
టిఎస్ఆర్ - కొంపల్లి 9.00,12.10,4.00,7.30,10.40 తమిళ్: 9.40,12.45,4.15,7.45,11.15
ఫీనిక్స్ - చర్లపల్లి 9.40,1.00,4.20,7.40,11.00
అమీర్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.20
PVR గరిలేరియా - పంజాగుట్ట 9.10,12.35, 4.00, 5.00, 7.25,10.50
ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00,2.00,3.50,7.20,10.50
అమీర్ సినిమాస్ - చంద్రాయణగుట్ట 9.40,1.00,4.20,7.40,11.00
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.15,7.30,10.45 తమిళ్: 9.30, 12.45, 4.00, 7.15,10.30
PVR సినిమాస్ - ఎర్రమంజిల్ 9.45, 11.15,1.10,3.40,7.15,10.40
జి.ఎస్.ఎమ్ - మల్కాజిగిరి 9.40,1.05,4.20,7.20 10.50 తమిళ్: 10.30,7.10
రాఘవేంద్ర - మల్కాజిగిరి 9.40,1.00,4.20,7.40,11.00
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15, 2.00, 6.00, 9.15
PVR సినిమాస్ - మూసారంబాగ్ 9.45,11.10,1.10,4.25, 7.20,10.45
ఎంఎస్ మూవీ - కాచిగూడ 9.20,12.50, 4.10,7.10, 10.40, హిందీ: 10.10,10.20
లక్ష్మీనరసింహ - మియాపూర్ 9.40, 1.00, 4.20, 7.40, 11.00
టివోలి - సికింద్రాబాద్ 10.00,1.10,4.20,7.35,10.50
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10, 2.35,4.05, 7.30, 10.55
PVR ప్రిస్టిన్ ప్రైమ్ - గచ్చిబౌలి 9.40,4.10,7.35 తమిళ్: 1.00,11.00
ఎంఎస్ మూవీ - కాచిగూడ 9.00,12.30, 4.00,7.30,11.00 తమిళ్: 10.40,10.30
ప్లాటినమ్ - గచ్చిబౌలి 9.00,9.30,12.45,4.00,7.15, 10.30,11.00 తమిళ్: 12.15
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 11.00, 2.30, 4.30, 7.00,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.10, 2.35,4.05, 7.30, 10.55
PVR సత్యనెక్లెస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.35,4.30,7.20,10.50 హిందీ: 11.00, 10.20
ఎంకెబీ - అత్తాపూర్ 10.20,1.25,4.25,7.30,10.30
సినీ పేర్చర్ - ఉప్పల్ 10.00,1.15,4.20,7.30,10.40
సినీమూర్ - ఆర్.సి.పురం 10.00,1.10,4.20,7.30,10.40
PVR ATRIUM మాల్ - గచ్చిబౌలి 10.05,1.15,4.00,7.25,10.50
అశోక ఎ/సి - వైజంక్షన్ 9.00,12.30, 4.00,7.30,11.00 తమిళ్: 10.40,10.30
ఎంఎంఆర్ - మౌలాలి 12.45,4.00,7.15,10.30 తమిళ్: 9.00, 12.15,3.30,6.45,10.00
ఎంఎం.జె.ఆర్ - నారపల్లి 10.25, 1.35, 4.35, 7.30, 10.35
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.20,1.40,4.10,7.35,11.00
లులు మాల్ - కూకట్‌పల్లి 9.30,12.35,4.05,11.05 తమిళ్: 7.35
ఏషియన్ స్పష్ణ 70 ఎంఎం ఎ/సి -కాటేదాన్ 11.30,2.15,6.30,9.30
ప్రశాంత్ 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
ఏషియన్ జ్యోతి 70 ఎంఎం ఎ/సి- ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి- బిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30
వీఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
పెన్నేషన్ కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్ 11.15,2.45,6.15,9.45
సాయిరంగ 70 ఎంఎం